## జిల్లాలో 28మందికి కారుణ్య నియామకాల పత్రాల పంపిణీ


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కారుణ్య నియామకాల ఉత్తర్వుల పత్రాలను అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ. హరిప్రియల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ 28మందికి కారుణ్య నియామకాల ఉత్తర్వు పత్రాలను అందజేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో 28మందికి కారుణ్య నియామకాల పత్రాలను (ఉత్తర్వులు)ను వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాల ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఎ హరిప్రియతో కలిసి కారుణ్య నియామకాలకు ధరఖాస్తులను చేసుకున్న వారికి కారుణ్య నియామకాల ద్వారా ప్రభుత్వ శాఖలల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు వివరించారు. వివిధ శాఖలల్లో నియామకాలకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## మున్సిపల్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని వినతి

**ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త:** ఏన్నో సంవత్సరాల నుంచి ప్రజలకు సేవలు అందిసు_న్న మున్సిపల్ సిబ్బందిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ సాబేర్‌అలీలను కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిబ్బంది వారికి సమ్మె నోటీసును అందజేశారు. గ్రామపంచాయతీ తీర్మాణం ద్వారా నియమింపబడిన బిల్‌కలెక్టర్లు, అటెండర్లు, ఎలక్ట్రిషియన్లు, వాటర్‌మెన్, స్వీపర్లు తక్కువ వేతనంతో కొన్ని సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేస్తున్నారని ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని వీఆర్‌ఏలను ప్రభుత్వం రెగ్యులర్ చేసి ఉద్యోగులుగా గుర్తించి పోస్టింగులు ఇచ్చిందన్నారు. ప్రజలకు నిత్యం పారిశుద్యం ఇతర పనులు చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తమను కూడా సీఎం కేసీఆర్ క్రమబద్ధీకరణ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా చేయాలని లేకుంటే ఈనెల 21 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లి విధులు బహిష్కరిస్తామని సిబ్బంది స్పష్టం చేశారు. ఈమేరకు సమ్మె నోటీసును వారు చైర్‌పర్సన్, కమీషనర్‌లకు అందజేసి సమ్మె సమాచారం ఇచ్చారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**-ఓటు అవగాహనపై 5 కె రన్ ర్యాలీ**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ఎలాంటి ఒత్తిడి, ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకుని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి ఎక్స్ రోడ్డు నుండి ఆలంపల్లి ఎక్స్ రోడ్డు వరకు శనివారం 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. 5కె రన్‌లో యువకులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... వర్షానికి కూడా లెక్కచేయకుండా విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పెద్దఎత్తున తరలివచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చే నవంబర్ డిసెంబర్ మాసంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాని యువకులు ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 19వరకు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే ఒక పోలింగ్ స్టేషన్ నుండి వేరొక పోలింగ్ స్టేషన్‌కు తమ ఓటును మార్చుకునేందుకు వీలుగా స్థానిక బిఎల్‌ఓలను, తహసీల్దార్‌ను లేదా ఈసిఐ. గవర్నమెంట్. ఇన్ పోర్టల్ ద్వారా ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల రోజు ప్రభుత్వం ప్రకటించే సెలవు దినాన్ని ఇండ్లకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించినందుకు పోలింగ్ కేంద్రాలకు తరలిరావాలన్నారు. ప్రతి ఒక్క ఓటు ఎంతో విలువైనదని, ఇట్టి ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకుంటే వారు మనకు మంచి సేవలు అందిస్తారని తెలియజేశారు. ఎన్నికల తర్వాత వచ్చే కొత్త ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు పని చేస్తుందని ఈ అవకాశాన్ని వదులుకోకుండా డబ్బు మధ్యానికి, ఇతర ప్రలోభాలకు లొంగకుండా మంచి నాయకులను ఎన్నుకొనాలన్నారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా యువతి, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున 5కే రన్‌లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకొనాలన్నారు. గత ఎన్నికలలో రాష్ట్ర మొత్తంలో 73శాతం ఓట్లు పోలవగా, జిల్లాలో మాత్రం 76శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఈసారి ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొని, రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకొని జిల్లాలో 80శాతం కంటే ఎక్కువ ఓటింగ్ శాతం పెంచాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరితో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకదేవి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి హనుమంతరావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, ఎస్సి కార్పొరేషన్ ఈడి బాబు మోజెస్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ ఏపిడి నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ అధికార పార్టీలో టెన్షన్...టెన్షన్

**- ఇంకా వీడని ఎమ్మెల్యే టికెట్ మిస్టరీ**
**- పోటాపోటీగా కొనసాగుతున్న సోషల్ మీడియా ప్రచారాలు**
**- అయోమయంలో నాయకులు, కార్యకర్తలు**



**షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) :** ఎన్నికలు సమీపిస్తుండటంతో షాద్‌నగర్ నియోజకవర్గంలోని అధికార పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో టెన్షన్... టెన్షన్ నెలకొంది. గత రెండు మూడు రోజులుగా ఎక్కడ చూసిన అధికార పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఎవరికి వస్తుందో అంటూ చర్చల మీద చర్చలు కొనసాగుతున్నాయి... సోషల్ మీడియాల్లో సహితం విపరీతంగా వార్తలు వస్తుండటంతో ప్రజల్లో గందర గోళ వాతా వరణం నెలకొంది. ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎవరి పేరును ప్రకటిస్తారా అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు టెన్షన్... టెన్షన్ పడుతున్న సాంకేతాలు కనిపిస్తున్నాయి. మరి ఆ టెన్షన్ వ్యవహారాలను ఓ సారి పరిశీలిస్తే...

**వీడని ఎమ్మెల్యే టికెట్ మిస్టరీ...**

షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రధానంగా అధికార పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యే టికెట్‌ను ఆశిస్తున్నారు. అందులో ఒకరు ప్రస్తుత ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కాగా మరొకరు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి. ఇద్దరు ఎవరికి వారు షాద్‌నగర్ ఎమ్మెల్యే టికెటు కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నమ్ముకుంటే... మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కేటీఆర్‌ను నమ్ముకున్నాట్లు విశ్వసనీయమైన సమాచారం. తమకు టికెట్ కేటాయిస్తే షాద్‌నగర్ నియోజకవర్గంలో తప్పక గెలుస్తామని అధిష్టా నికి సూచించడం జరిగింది. ఇక మిగిలింది ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరి పేరు డిక్లర్ చేస్తారన్నదే మిగిలింది.

**సోషల్‌మీడియాలో మాత్రం పోటాపోటీ ప్రచారాలు...**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 21న మొదటి జాబిత ప్రకటిస్తారన్న సమాచారం ప్రజల్లోకి రావడంతో.... షాద్‌నగర్ నియోకజవర్గంలో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. దీంతో సోషల్ మీడియాల్లో అటూ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు సంబంధించిన వర్గం, ఇటూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అనుచరులు, కార్యకర్తలు తమ తమ నాయకుడికే టికెట్ దక్కబో తుందంటూ పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని యుటూబ్ ఛానల్లో, కొన్ని పత్రికల్లో తమ నాయకులకు టికెట్ కేటాయించి నట్లు ప్రచారాలు కావడంతో షాద్‌నగర్‌లో ఒక్కసారిగా రాజకీయ వాతావ రణం మారిపోయింది. సోషల్ మీడియాల్లో వచ్చే వార్తలను చూసి కొంత మంది అభిమానులు సంబరాలు జరుపుకుంటున్న వార్తలు సహితం షాద్‌న గర్ సోషల్ మీడియా గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్నాయి.

**సామాన్య కార్యకర్తల్లో అయోమయం...**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సారి షాద్‌నగర్ ఎమ్మెల్యే టికెట్ అటూ ప్రస్తుత ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ఇచ్చినా... ఇటూ ఇటూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ఇచ్చినా... పార్టీ కోసం పనిచేసేది మాత్రం కింది స్థాయి నాయకులు, సామాన్య కార్యకర్తలే... కానీ గత రెండు మూడు రోజుల్లో ఈ సామాన్య కార్యకర్తల్లో పూర్తిగా అయోమయం నెలకొంది. ఎవరికీ టికెట్ ఇస్తారు... ఏ నాయకుడితో కలిసి పనిచేయాలనే ఆలోచనల్లో పడ్డాట్లు కనిపిస్తుంది. ఎటూ చూసి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ అంశంపైనే చర్చలు... ఈ మిస్టరీ వీడితేనే పార్టీ కార్యక్రమాలు ముందుకు కదిలే పరిస్థితి నెలకొంది. మరి చూద్దాం రెండు రోజుల్లో ఏవరి జాతకం ఎలా ఉంటుందో... ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్లపై అధికారిక ప్రకటన చేసిన తరువాత రాబోయే రోజుల్లో ఈ నాయకులు తీసుకునే చర్యలు పార్టీపై ఎలాంటి ప్రభావం పడుతుందో వేచి చూడాల్సిందే...

## మైనార్టీల ఆర్థిక భద్రత కోసమే లక్ష రూపాయలు పంపిణీ

**-విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**
**-మైనార్టీల కోసం సంక్షేమ పథకాలు అమలు : మంత్రి మల్లారెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**రంగారెడ్డి జిల్లాలో..**

**శంషాబాద్ ఆగస్టు19, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మైనార్టీల ఆర్థిక భద్రత కోసమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేగం ఫంక్షన్ హాల్‌లో మైనార్టీలకు ఎకనామిక్ సపోర్ట్ స్కీంలో భాగంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైయారు. 100శాతం సబ్సిడితో లక్ష రూపాయలను అందించే కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని మైనార్టీలకు ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, అంజయ్య యాదవ్, కాలే యాదయ్య, జడ్పిచైర్‌పర్సన్ అనిత రెడ్డి, దయానంద్ గుప్తాలతో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ...మైనార్టీ సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రంలో దేశంలోని నెంబర్‌వన్‌గా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనిక పాలనలో తెలంగాణలో హిందూ ముస్లిం సోదరుల వలే ఉంటూ ఐక్యతను చాటుతూ, గంగా జమునా తహజీబ్‌ను కాపాడుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మైనారిటీల సంక్షేమ కోసం దేశంలోని ఏ రాష్ట్రం తెలంగాణ స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్నారు. ముస్లిం మైనార్టీల సంఖ్య కోటిన్నర జనాభా ఉన్న మహారాష్ట్రలో బడ్జెట్‌లో 674 కోట్లు కేటాయిస్తే 50లక్షల ఉన్న తెలంగాణలో 2వేల 200 కోట్లు కేటాయించారన్నారు. అనంతరం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ....తెలంగాణ ఏర్పాటు తర్వాత మైనార్టీ సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ పదివేల కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు. ముస్లిం యువతను రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. మైనార్టీల్లోని పేదకలు నిరుద్యోగులు సొంత వ్యాపారాలు నిర్వహించుకోవడానికి లక్ష రూపాయల ఉచిత గ్రాంటును అందించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారని ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీరటి తన్వీరాజు ముదిరాజ్, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి, కౌన్సిలర్లు జహంగీర్ ఖాన్, మేకల వెంకటేష్, పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మైనార్టీలకు చెక్కులను అందజేసిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్‌లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్‌ఆగస్త్య, ప్రజాప్రతినిధులు,

**మేడ్చల్ జిల్లాలో..**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, మైనార్టీ బంధు కింద లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయంగ మైనార్టీలకు చెక్కులను పంపిణీ చేసినట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా వ్యాప్తంగ మైనార్టీలకు 497మందికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను మంత్రి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమానికి పథకాలు అమలు చేస్తుందన్నారు. మైనార్టీలకు సంబంధించి ఆర్థికాభివృద్దికి చేయూతనిస్తుందన్నారు. సిఎం మంచి ఆలోచనలతో మైనార్టీలను ఆదుకోవటానికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసి వ్యాపారాలు చేసుకోవటానికి చేయూత నివ్వటం జరిగిందన్నారు. మైనార్టీలు అర్థికంగ, సామాజికంగ, రాజకీయంగ రాణించటానికి పలు పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగ రంజాన్ పండుగకు కొత్త బట్టలు, విదేశాల్లో చదువుకునే మైనార్టీ పిల్లలకు ఉన్నత చదువుల కోసం 20లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ఇతర దేశాల్లో చదివించే వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు, ఒక్క విద్యార్థికి లక్షా25వేల రూపాయల చొప్పున ఏడాదికి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. జడ్పీచైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం మైనార్టీ బంధు పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం మైనార్టీలకు అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100శాతం సబ్సిడీతో మైనార్టీల కోసం ఆర్థిక సహాయం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో 497మందికి మంజూరు కావటంతో చెక్కులను అందజేయటం జరుగుతుందన్నారు. మైనార్టీలు ఆర్థికంగ ఎదగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఖాసీమ్, కమిటీ సభ్యులు, మైనార్టీలు, జడ్పీటిసి ఎం. అనితలాలయ్య, రాష్ట్ర నాయకులు ఎండి జహంగీర్, జిల్లా అధికారులు, సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన తలకొండపల్లి జడ్పిటిసి వెంకటేష్, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్



**తలకొండపల్లి ఆగస్టు19, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ తన అనుచరులతో కలిసి శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా పార్టీ కండువాలను వెంకటేష్‌తో పాటు వారి అనుచరులకు బీఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అంతకు ముందు తలకొండపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో అనుచరులతో సమాన ఆలోచనలు జరిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.... తలకొండపల్లి మండలంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి మండల అధ్యక్ష పీఠం, మరియు కొంతమంది సర్పంచ్‌లును, ఎంపిటిసిలను, సింగిల్ విండో చైర్మన్ స్థానాన్ని సైతం గెలిపించుకున్నామని వారందరితో కెటిఆర్ సమక్షంలో పార్టీలోకి కలుస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అనుచరగణంతో కొంతమంది సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు బయలుదేరారు. వారి వెంట ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, వైస్ చైర్మన్ కూన రవి, సర్పంచ్‌లు సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, సర్పంచ్‌లు పెరుమాళ్ల లలిత జ్యోతయ్య, లక్ష్మణ్ నాయక్, వెంకట్రారాం రెడ్డి, రఘుపతి, రమేష్ యాదవ్, ఎంపిటిసిలు సంఘం మండల అధ్యక్షుడు జోగు రమేష్‌తో పాటు, కొంత మంది అనుచరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తా

**-చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి హామీ**


చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డిని కలిసి చేవెళ్లలో కోర్టు కాంప్లెక్స్ భవనం ఏర్పాటు నిధులు మంజూరు చేయాలని విన్నవించిన చేవెళ్ల బార్ అసోసియోషన్ సభ్యులు

**చేవెళ్ల, ఆగస్టు 19, ప్రభాతవార్త**

చేవెళ్లలో అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు భవనం నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తామని చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి అన్నారు. చేవెళ్లకు అడిషనల్ జూనియర్ కోర్టు రావడానికి తన వంతు కృషి చేసిన చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డిని, విద్యాశాఖమంత్రి సబితారెడ్డిలను శనివారం కలిసి చేవెళ్ల బార్ అసోసియోషన్ దన్యావాదాలు తెలిపారు. చేవెళ్ల కోర్టు ప్రాంగణంకు స్థలం తక్కువగా ఉందని, స్థలంతో పాటు కోర్టు భవనం, కోర్టు కాంప్లెక్స్ భవనాలు మంజూరు చేయాలని చేవెళ్ల బార్ అసోసియోషన్ ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి విన్నవించారు. కోర్టు భవనంలోని సమస్యలను, వసతులను కూడ కల్పించాలని కోరారు. ఇందుకు చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి స్పందించి కోర్టు కాంప్లెక్స్ భవనాలను నిర్మాణాలకు నిధులు మంజూరుకు శాయశక్తుల పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయ్యవాదులు బాబర్, ఉపేందర్‌రెడ్డి, సాయిరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వృద్ధురాలు ఆత్మహత్య

**పూడూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త :** కుటుంబంలో జరుగుతున్న గొడవలకు మనస్థాపం చెంది ఓ వృద్ధురాలు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి వికారాబాద్‌జిల్లా పూడూరు మండలంలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ గిరి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని చీలాపూర్ గ్రామానికి చెందిన వడ్డె అంతమ్మ (70)అనే మహిళ కొడుకు చెంద్రయ్యకు ఇద్దరు భార్యలు. అయితే రెండవ భార్య మంజుల, మొదటి భార్య కొడుకు అంజనేయులు శుక్రవారం కుటుంబం విషయంలో గొడవ పడ్డారు. ఈ విషయం గమనించిన అంతమ్మ మనస్థాంపం చెంది అదేరోజు రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో ఎవ్వరికి చెప్పకుండా ఇంటినుండి బయలుదేరి గ్రామ శివారులోఉన్న చింతచెట్టుకు తన చీర కొంగుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు అంతమ్మకొడుకు చెంద్ర య్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## యువకుడి వేధింపులతో బాలిక ఆత్మహత్య

**-యాలాల మండలం హాజీపూర్‌లో ఘటన**
**-శోకసంద్రంలో బాలిక తల్లిదండ్రులు**

**యాలాల ఆగష్టు 19, ప్రభాతవార్త :** యువకుడి వేధింపులకు అభం శభం తెలియని పదవతరగతి చదువుతున్న ఓ మైనర్ బాలిక బలయ్యింది. శృతిమించిన వేధింపులతో తల్లిదండ్రుల వద్ద గ్రామస్తుల వద్ద చులకనయ్యాననే మనస్థాపంతో ఆ బాలిక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని హాజీపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. యాలాల ఎస్ఐ. అరవింద్ కుటింభికుల తెలిపిన కథనం ప్రకారం ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హాజీపూర్ గ్రామానికి చెందిన బూర్జుకాడి బూరుజకాడి రాములు, వెంకటమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో పెద్ద కూతురు ప్రవళిక (17) యాలాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువతోంది. గత కొన్ని రోజులుగా అదే గ్రామానికి చెందిన కమాలి రాజు అనే యువకుడు ప్రేమ పేరుతో నిత్యం వేధించేవాడు. విషయం తెలిసిన మృతురాలి తల్లిదండ్రులు కూతురు ప్రవళికతో పాటు యువకుడిని మందలించారు. తన తప్పు లేనిదే తమ అమ్మనాన్నలు మందలించారనే మనస్థాపానికి గురైన ఆ బాలిక ఇంట్లోనే ఓ గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాలిక కుటింభికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చుస్తున్నట్లు ఎస్ఐ. అరవింద్ తెలిపారు. బాలిక మృతితో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అయితే మాకేంటి ?

**-ఇష్టమైతే హాజరవుతాం లేకుంటే లేదు -సమస్యలను గాలికొదిలేస్తున్న అధికార గణం**


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి


సమావేశంలో పాల్గొన్న సభ్యులు, అధికారులు

**మేడ్చల్, ఆగస్టు 19. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం నిర్వహించే సర్వసభ్య సమావేశం ఎవరికి అవసరం లేని విదంగా సంబందం లేకుండా పోయింది. మండల పరిషత్ అధ్యక్షురాలితో పాటు ఎండిఓ ఆగ్రహనికి గురైఅధికారులపై తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు. సర్వసభ్య సమావేశాన్ని మండల స్థాయి అధికారులు చాలా తేలికగా తీసుకుంటున్నారని, ఒకసారి చర్చించిన సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఆ సమస్యపై కనీసం అవగాహన లేని విదంగా మెలుగుతున్నారని, మూడు నెలలకొకసారి నిర్వహించే ఈ సమావేశానికి హాజరుకాకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఘాటుగా పేర్కొన్నారు. వివరాల ప్రకారం ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం శనివారం ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వివిద శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొనాల్సి ఉండగా అందులో 80 శాతం అధికారులు హాజరు కాకపోగా కొంత మంది తమ సిబ్బందిని పంపించగా, మరికొంతమంది సిబ్బందిని కూడ పంపకపోవడం నిర్లక్ష్యానికి అద్దం పట్టింది. గ్రామాలల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షలు చేసి కొత్త కార్యక్రమాలకు ఎజెండాతో తీర్మాణాలు చేయడంతో పాటు సమస్యలను అధికారులకు వివరించేందుకు సర్వసభ్య సమావేశం దోహదపడుతుంది. కాని గతంలో ఈ సమావేశాలకు హాజరుకాని అధికారులకు మెమోలు అందించి చర్యలు తీసుకునేవారు. ఇటీవల కాలంలో అలాంటి చర్యలు ఏవి లేకపోవడంతో అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిదులు ఈ సమావేశాలకు ఎగనామం పెడుతూ అభివృద్దితో పాటు సమస్యలను చర్చించడంతో విఫలమౌతున్నారు. శనివారం జరిగిన ఈ సమావేశంలో పలు విషయాలపై ఆయా శాఖల అధికారులను (కింది స్థాయి అధికారులను) ప్రజా ప్రతినిదులు నిలదీశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా మండలంలోని వివిద గ్రామాలకు వచ్చే త్రాగు నీరు సక్రమంగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నల్లాలోని నీరు ప్రెజర్‌గా రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గిర్మాపూర్‌లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురౌతున్నారని, రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగకపోవడంతో 3 కిలోమీటర్లకు బదులుగా 10 కిలో మీటర్ల దూరం తిరిగి పోవాల్సి వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారని, ఉదయం, సాయంకాల సమయంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. అదే విదంగా బర్మాజిగూడ, లింగాపూర్‌తో పాటు శ్రీరంగవరం గ్రామాలకు సమయానికి బస్సులు రావడం లేదని, రావల్‌కోల్ గ్రామానికి సాయంత్రం సమయంలో 6.30 గంటలకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రతినిదులు ఆర్టీసి అధికారిని కోరగా వెంటనే వారి సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. మేడ్చల్ సీహెచ్‌సీ ఆస్పత్రిలో బయటి రోగులకు సక్రమంగా చూడటం లేదని ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి నిలదీశాలరు. అదే విదంగా పరిసరాలు శుభ్రంగా లేవని దుమ్ము దూళి పేరుకుపోయిన పట్టించుకోకపోవడం శోచనీయమని మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్ ఆరోపించాడు. వివిద ప్రమాదాల్లో మరణించిన వారికి పోస్టుమార్టం నిర్వహించడంలో సమస్యలు ఏర్పడుతున్నాయని, వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరారు. అందుకు సంబందిత అధికారి దీప్తి స్పందిస్తూ వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. లింగాపూర్ గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ పనులు చేసినా బిల్లులు రాక ఇబ్బందులకు గురౌతున్నారని, వెంటనే నిదులు మంజూరి చేయాలని సర్పంచ్ లక్ష్మీ సంజీవ కోరారు. అంగన్‌వాడి కేంద్రాలల్లో ఇవ్వాల్సిన గుడ్లు, పప్పు సక్రమంగా అందడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, వెంటనే సమస్యను తీర్చాలని ఎంపిపితో పాటు శ్రీరంగవరం ఎంపిటిసి ప్రకాశ్ కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలల్లో చెరువులు పూర్తిగా నిండి ఉన్నాయని, కాని కొన్ని గ్రామాల చెరువులకు తూములు సక్రమంగా లేక నీరు వృదాగా పోతున్నదని భాస్కర్ యాదవ్ అన్నాడు. రావల్‌కోల్ గ్రామంలో చెరువుల నుండి నీరు వృదాగా పోతున్నదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆ గ్రామ సర్పంచ్ మహేందర్ ఆరోపించాడు. కాగా తమకు సరిపోను సిబ్బంది లేక సమస్యను త్వరితగతిన పరిష్కరించ లేకపోతున్నామని సంబందిత అధికారి అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు కేవలం నలుగురు పాల్గొనగా ఉన్న ఎంపిటిసిల్లో సగం మంది రాకపోగా ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, ఎండిఓ పద్మావతి, వైస్ ఎంపిపి వెంకటేష్, సభ్యులు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొర్రెములలో మహంకాళి ఆలయ నిర్మాణానికి విరాళం

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెముల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మహంకాళి సమేత బ్రహ్మ సూత్ర నీలకంఠ స్వామి దేవాలయ నిర్మాణానికి మాజీ వార్డు సభ్యుడు బాస్కర్ గౌడ్ 21 వేల 116 రూపాయలు విరాళంగా అందజేసినట్లు సర్పంచ్ ఓ. వెంకటేశ్ గౌడ్ తెలిపారు. శనివారం నిర్మాణ ఆలయానికి విచ్చేసిన బాస్కర్ గౌడ్ ఆలయ నిర్మాణానికి నగదు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు డి. ఆంజనేయులు, స్థానిక నాయకులు కోళ్ల యాదగిరి, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి



ఏయూలో మొక్క నీటి నీరు పోస్తున్న డీన్ విష్ణుమూర్తి

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచాలిని ఏయూ సీఎస్ఈ డీన్ డాక్టర్ జి.విష్ణుమూర్తి పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్-3, యూనిట్-4 కలిసి 'మేరా మాటి-మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వర్సిటీ డీన్లు, హెచ్ఓడీలు, వాలీంటర్లు మొక్కలు నాటి నీరు పోశారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డీన్ విష్ణుమూర్తి, అడ్డిషన్స్ డీన్ డాక్టర్ మహిపతి శ్రీనివాసరావులు విచ్చేసి ఏయూ మైదానంలో పలుచోట్ల మొక్కలు నాటారు. మొక్కలను పెంచి పచ్ఛధనం పెంపొందించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వ యకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, ఎన్ఎస్ఎస్ యూనిట్-3, 4 పీఓలు ఎం.మధుకర్, జి.కిరణ్‌కుమార్, వాలీంటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగవైకల్యం ఉందన్న భావనను మనస్సులో నుంచి తొలగించాలి

### -మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో దివ్యాంగులకు మోటరైజ్డ్ వెహికిల్స్ పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, పాల్గొన్న అధికారులు, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19, ప్రభాతవార్త** అంగవైకల్యం ఉందన్న భావనను మనస్సుల్లో నుంచి తొలగించాలని, విజయాలను సాధించాలని దివ్యాంగులకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని మోటరైజ్డ్ వెహికిల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, ల్యాప్‌ట్యాప్స్, స్మార్ట్‌ఫోన్స్‌ను అర్హులైన 17మందికి మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని విజయాలు సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు చేయూత నిస్తూ భరోసాను కల్పిస్తుందన్నారు. అందరితో సమానంగ దివ్యాంగులను చూస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తగ దివ్యాంగులకు వాహనాలు, పరికరా లు ప్రభుత్వం అందజేస్తుందని, దివ్యాంగులు అందరితో సమానంగ రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డితో పాటు కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది. దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -ఎన్ఎఫ్‌సీనగర్‌లో 9వ విడత హరితహారం

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డు ఎన్ఎఫ్‌సీనగర్ బి1 సమీపంలోని శ్రీనివాసం మీనివాసం కాలనీలో శనివారం 9వ విడత హరితహారం కార్యక్రమం నిర్వహించారు. భారత సైనికాధికారులు కల్నల్ వెంటక్ అప్తుమ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్‌లు పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. చైర్‌పర్సన్ పావని యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం హరితహారం కోసం మున్సిపాలిటీల్లో నర్సరీలను ఏర్పాటు చేసిందన్నారు. 1వ వార్డులో ఆర్మీ అధికారులతో కలసి హరితహారం నిర్వహించామని నాటిన ప్రతి మొక్క పెద్దగా పెరిగేలా స్థానికులు జాగ్రత్త వహించాలని ఆమె సూచించారు. ప్రతి శుక్రవారం పట్టణంలో గ్రీన్ ఫ్రైడే పాటిస్తూ మొక్కలను సంరక్షిస్తున్నామని, హరితహారం కార్యక్రమానికి విరాళాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు భాగస్వామ్యం కల్పించిందన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మొక్కలను పెంచి పచ్ఛధనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ వివరించారు. ఈకార్యకమంలో మాజీ ఎంపిటిసీ జె.రమేశ్, సొసైటీ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఆర్మీ అధికారి మోహన్‌రావు, అమరదీప్, తృప్తి, శ్రీధర్, షోసీక్, నాయకులు చంద్రశేఖర్, కనకంభరంరావు, విజయ్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఎన్ఎఫ్‌సీనగర్ సమీపంలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

## పోచారంలో పది కోట్ల 15 లక్షల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం: చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రతి వార్డుకు 50 లక్షల చొప్పున 9 కోట్ల అంచనా వ్యయం అయ్యే బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తెలిపారు. మరో కోటీ పది హేను లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు కౌన్సిల్‌లో తీర్మానం చేసి ఆమోదం పొందినట్లు తెలిపారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో చేపట్టిన అంశాలపై చైర్మన్ వివరాలు వెల్లడించారు. మున్సిపల్‌లోని 18 వార్డులకు గాను వార్డుకు అర కోటీ చొప్పున 9 కోట్ల రూపాయలు వార్డుల్లో అభివృద్ధి పనులకు కేటాయించినట్లు తెలిపారు. మరో 50 లక్షల నిధులతో నారపల్లిలో వైకుంఠధామం నిర్మాణం కొరకు, ఎలక్షన్ల నిర్వహణ కొరకు ఐదు లక్షలు, శానిటేషన్‌తోపాటు ఇతరత్రా ఖర్చుల కొరకు 60 లక్షల రూపాయల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ఆయా వార్డుల్లో అత్యవసర పనుల విషయమై సమావేశంలో అధికారులు, కౌన్సిలర్లతో చర్చించినట్లు చైర్మన్ పేర్కొన్నారు. చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ వేమన రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్, నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బి. హరిప్రసాద్‌రావు, సామల శ్రీలత, ఎ. శైలజ, ఎస్. రవీందర్, నల్లవెల్లి లక్ష్మి, బాలగోని వెంకటేశ్ గౌడ్, ఎస్.సుధాలక్ష్మి, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, బి. మమతరాణి, ఎఈ. కె. నరేశ్ పాల్గొన్నారు.





పోచారం మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

# తుర్కపల్లిలో పాదయాత్ర చేసిన మంత్రి మల్లారెడ్డి

### -స్వంత నిధులు రూ.50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన



తుర్కపల్లిలో పర్యటించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 19, ప్రభాతవార్త** తుర్కపల్లి గ్రామంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. తుర్కపల్లిలో రాజీవ్‌రహదారి మెయిన్ రోడ్డు బస్టాండ్ నుంచి వైన్స్‌ల చౌరస్తా వరకు (బయోటెక్ రోడ్డు) రోడ్డు పూర్తిగ దెబ్బతిన్నందున మంత్రి మల్లారెడ్డి స్పందించి తన స్వంత నిధులు సుమారు 50లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో పాదయాత్ర చేసి సిసి రోడ్లు, ఆలయాలు నిర్మించటానికి పరిశీలించారు. స్వంత నిధులతో గ్రామంలో ఉన్న ప్రధాన రోడ్డు సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి వివరించారు. తుర్కపల్లి గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని కూడ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. మూడు నెలల పాటు శిక్షణ ఉంటుందని ఆ తరువాత కుట్టు మిషన్లు ఇస్తారని జీవనోపాధిని పొందాలని మంత్రి వారికి సూచించారు. ఆ తరువాత తుర్కపల్లి తండలో పర్యటించారు. రోడ్ల సమస్యను పరిష్కరిస్తానని మంత్రి వివరించారు. తుర్కపల్లి గ్రామంలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరించటం జరుగుతుందని మంత్రి సూచించారు. గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి,స్థానిక ఎంపిటిసి సుజాత, ఉపసర్పంచు యూసుప్‌బాబ, వార్డుసభ్యులు, అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలో మంత్రి పర్యటన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, గ్రామ సర్పంచు జి.కవిత వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిటిసి,వైస్ఎంపిపి సుజాత, ఉపసర్పంచు యూసుప్ బాబ, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, శామీర్‌పేట మండల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి, ఫణిరాజ్, ఆర్.యాదగిరి, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## కోటమైసమ్మ ఆలయానికి వీర్లపల్లి శంకర్ విరాళం



ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని రైతు కాలనీలో వెలసిన కోటమైసమ్మ ఆలయ పున: నిర్మాణం పనులు పూర్తి కావడంతో శనివారం ఆలయాన్ని సందర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆలయా ప్రారంభోత్సవానికి రూ.1 లక్ష 51వేల విరాళంగా కాలనీ అభివృద్ధి సంక్షేమ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్‌ను రైతు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఖాజపాష (కేపీ), ప్రధానకార్యదర్శి శుక్రవర్ధన్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నేత మురళీమోహన్ తదితరులు శాలువతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని, అమ్మవారి చల్లనీ దీవెనలు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, చెన్నయ్య,, బాలరాజ్‌గౌడ్, అప్పి, సత్తయ్య, సీతారాం, ముబారక్, ఖదీర్, అనీల్, లింగారెడ్డిగూడ ఆశోక్, పోలేపల్లి అంజయ్య, కోట మైసమ్మ సేవా సమితి నాయకులు బుచ్చయ్య, మల్లేష్ గౌడ్, వెంకట్‌రెడ్డి, పెంటయ్య, విజయరాములుగౌడ్, చెరుకు శివ, కొమ్మగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం: భాష



మహాధర్నాలో పాల్గొన్న బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష, నాయకులు

**యాచారం, ఆగస్టు 19 ప్రభాతవార్త** బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భాష పేర్కొన్నారు. శనివారం బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ వ్ర్యం లో దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకం, రేషన్ కార్డులు, ఫించన్లు, ధరణి పథకాలు అర్హులైన వారికి అందించాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొప్పు భాష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు అమ్మి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలు అమ లు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అ ంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు సాష్టాంగ నమస్కారం చేసి వినతిపత్రాలు అందజేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి మండల ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిని యాదయ్య, నారెడ్ల వెంకట్‌రెడ్డి, గొల్లపల్లి జంగయ్యగౌడ్, ముంత జంగయ్య, గోగికర్ రమేష్, గొల్లపల్లి శ్రీధర్‌గౌడ్, రాయకంటి విజయ్‌కుమార్, పుప్పాల శాంతికుమార్, పగడాల శ్రీశైలం, పల్లపు నరేష్, నక్క శ్రీనివాస్‌యాదవ్, ఎలిమినేటి శ్రీని వాస్‌రెడ్డి, మేకల బాలకృష్ణరెడ్డి, సందీప్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వీరబొమ్మల శ్రీనివాస్, దొంత గోని నరేందర్, మహేందర్, సురేష్, సంతోష్ గుప్తా, నడికుడి కృష్ణ, పత్తి రాజు, విష్ణురె డ్డి, నాగని కుమార్, బైకని పాండు, హరికృష్ణ, కుంటి రాజు యాదవ్, సాటు మల్లేష్, దయాకర్, సభావత్ గణేష్, నాగరాజు, శ్రీనాథ్, గుడాల వెంకటేష్ పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన టికెట్లలొల్లికి తెరపడేదన్నడో..?

### -తలలు పీక్కుంటున్న అభిమానులు,కార్యకర్తలు

### -ఆశల పల్లకిలో ఊరేగుతున్న వైనం

**నందిగామ ఆగస్టు19,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడే కొద్ది అన్ని రాజకీయ పార్టీల నాయకుల్లో ఉత్కంఠత మొదలైంది.మా నాయకునికే హైకమాండ్ బీఫాం ఇస్తుంది ఇందులో ఎలాంటి అనుమానం లేదని కొందరూ మా నాయకుడినికి జనం పూరినత మద్దతు ఇస్తున్నారు.ఖచ్చితంగా మా నేతకే బీ ఫాం ఇస్తుంద్రు,గెలుస్తున్నం ,ఎమ్మెల్యే అవడం ఖాయమని ఇంకొందరూ చెప్పుకోవడంతో చిలికి చినికి గాలి వానలా మారి టికెట్ల లొల్లి రచ్చకెక్కి నువ్వా నేనా రీతిలో తయ్యారైయిందనడంలో ఎంతో మాత్రం అతిశయోక్తి లేదేమో ..అధికార గులాబీ పార్టీలో ఉన్న ఓ వర్గం నేతకు బీఆర్ఎస్ హైకమాండ్ భీ ఫాం ఇస్తున్నారని పుకార్లు షీకార్లు కొట్టడంతో నందిగామ మండలంలోని కొంతమంది అభిమానుల ఆనందాలకు అవధులే లేకుండా పోయాయి.ఆనందంతో ఉక్కిరి బిక్కిరైన ,కొంత మంది అభిమానులు టపాకాయలు కాల్చి,మిఠాయిలు పంచుకొని మందు, విందులతో సంబరాలు జరుపుకున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది.నందిగామ మండలంలో ఎక్కడికెళ్లిన బస్‌స్టాండ్ల వద్ద,కిల్లీ షాపుల వద్ద ,రైల్వే స్టేషన్ల వద్ద,హోటళ్ల వద్ద ముఖ్యకూడళ్లో నల్గురు కలిసిన చోట టికెట్ల లొల్లిపై చర్చించుకోవడం కనిపించింది.మీ నాయకునికి టికెట్ కన్‌ఫాం అంటు కదా ఎం దావత్ లేదా? ఎక్కడున్నావ్ ఎప్పుడు కలవాలే అంటూ ఫోన్లు రావడం ఒక ఎత్తైతే సామాజిక మాధ్యమాల్లో నువ్వా నేనా రీతిలో మాటల తూటాలతో ఇరువర్గాల అభిమానులు తమ తమ సత్తా చాటుకున్నారు.ఆలు లేదు సూరు లేదు...కొడుకు పేరు సోమలింగమన్న చందంగా ఉందని కొందరనగా తొందరపడుకు సుందరవదన అని ఇంకొందరూ ఒకరిపై ఒకరు సంభాషించుకోవడం తెరపైకి వచ్చాయి.ఎది ఎమైన రచ్చకెక్కిన టికెట్ల లొల్లికి తెరపడేదెన్నడో అని మండల ప్రజలు చర్చించుకోవడం కోసమెరుపు..

## వైభవంగా రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు



ఎదులాబాద్‌లో రంగనాయకస్వామి హనుమంతసేవ నిర్వహిస్తున్న ధర్మకర్తలు, భక్తులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శ్రీగోదా సమేత రంగమన్నార్‌నాయకస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య నిత్యం ఆలయంలో ధర్మకర్తలు పూజలు జరుపుతున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ఆవరణలో స్వామికి శేషవాహనసేవ, హనుమంత వాహనసేవ జరుపగా శనివారం సాయంత్రం అశ్వవాహనసేవ, గజవాహనసేవ జరిపారు. ధర్మకర్తలు, భక్తుల గోవింద నామ స్మరణ, మంగళవాయిద్యాలతో ఆలయ పరిసరాల్లో పల్లకిలో ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఆదివారం నాగులచవితి సందర్భంగా ఉదయం 11 గంటలకు తిరుకళ్యాణ మహోత్సవం, సాయంత్రం 6 గంటలకు గరుడసేవలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగ ఆలంకరించిన మండపంలో రంగనాయకస్వామి, అండాళమ్మల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామి కళ్యాణంలో పాల్గొనడానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు విచ్చేస్తున్నారని నిర్వహకులు తెలిపారు. సోమవారం రం గనాయక స్వామి రథోత్సవం (జాతర) ఉండటంతో గ్రామపంచా యతీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, సిబ్బంది గ్రామంలో వీధిదీపాలు ఏర్పాటు చేసి, పారిశుధ్యం పనులు, రోడ్లు శుభ్రం చేయిస్తున్నారు.

## ఎన్కెపల్లిలో ఇంటితాళం పగులగొట్టిన దొంగలు

### -మూడు తులాలగొలుసు అపహరణ

**పూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగులగొటి మూడు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన సంఘటన వికారాబాద్ జిల్లా చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ గిరి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన ఎంకుల శ్రీనివాస్ అనేవ్యక్తి భార్య తల్లిగారింటికి వెళ్లగా,అతను శ్రీచక్ర పాలడైరీలో కూలిపని చేసేందుకు శుక్రవారం రాత్రి సుమారు 9గంటల ప్రాంతంలో ఇంటికి తాళం వేసి వెళ్లాడు.అదేరోజురాత్రి గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాన్ని పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు.శనివారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో కూలిపని ముగించుకొని తిరిగి ఇంటికివచ్చిన శ్రీనివాస్‌కు తలుపులు తెరచిఉండి ఇంట్లోని వస్తువులు చిందర వందరగా ఉండడంలో అనుమానం వచ్చి బీరువాను చూడగా అందులో ఉన్న బంగారు గొలుసు పోయినట్లు గుర్తించాడు. అదే రోజురాత్రి అదే గ్రామానికి చెందిన అవుసుల మోనాచారి,కుర్వ సత్తయ్య ఇళ్ల్లో కూడా దొంగతనం చేసేందుకు దొంగలు ప్రయ త్నించి విఫలం అయ్యారు.బాదితుడు ఎంకుల శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు,శనివారం క్లూస్‌టీంతో గ్రామానికి బయలుదేరి ఫింగర్ ప్రిట్స్‌ను సేకరించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మహేశ్వరం ఆర్టీసి డిపో మేనేజర్‌పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**కందుకూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రజల పట్ల ప్రజా ప్రతినిదుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్న మహేశ్వరం ఆర్టీసి డిపో మేనేజర్‌పైన చర్యలు తీసుకుని దెబ్బడగూడ గ్రామానికి నిలివేసిన బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలని కోరుతు దెబ్బడగూడ సర్పంచ్ ఆర్టీసి ఆర్ఎంకు, ఆర్టీసి కమిషనర్‌కు విన్నవించారు. ఈ విషయమై సర్పంచ్ శ్రావణిజంగారెడ్డి మాట్లాడుతు దెబ్బడగూడ గ్రామంలో రోడ్డు అభివృద్ధి కార్యక్రమంలో బాగంగా ప్రధాన రోడ్డుపైన సిసి రోడ్డు వేస్తుండగా రోడ్డు వేసిన మరుసటి రోజునే ఆర్టీసి సిబ్బంది నిర్లక్ష్యంగా ఆ రోడ్డుపై నుండి బస్సును పోనివ్వడంతో రోడ్డు పాడైందని ఈ విషయాన్ని గమనించిన స్థానిక యువకులు బస్సు సిబ్బందిని ప్రశ్నించడంతో సిబ్బంది దురుసుగా వ్యవహరించారని అది చాలదన్నట్లు గ్రామానికి రావలసిన బస్సులను నిలిపివేశారన్నారు. మహేశ్వరం డిపో మేనేజర్‌ను సంప్రదించగా బాద్యతా రహితంగా మాట్లాడారని 5 రోజులుగా గ్రామానికి బస్సులు రావడం లేదని పేర్కొన్నారు. ఈ విషయమై ఆర్టీసి ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం అందించామని తెలిపారు. ఈ విషయమై ఎస్ఎఫ్ఐ నాయకులు లిఖిత్‌కుమార్ మాట్లాడుతు దెబ్బడగూడ గ్రామానికి రావలసిన అర్టీసి బస్సులను అకస్మాత్తుగా నిలిపి వేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని ఈ విషయమై మహేశ్వరం అర్టీసి డిఎంను కలిసి విన్నవించినా ప్రయోజనం లేదని వాపోయారు ఈ విషయమై ప్రజా ప్రతినిదులు అధికారులు చొరవచూపాలని ప్రజలు ఎదుర్కోంటున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని లిఖిత్ డిమాండ్ చేశారు.

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

### -పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్



ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ 5కే రన్‌లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ తదితరులు

**కొడంగల్ రూరల్, ఆగస్టు 19ప్రభాతవార్త:** ఓటు హక్కుపై అవగాహన కోసం శనివారం కొడంగల్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు 5కే రన్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నేను కచ్చితంగా ఓటు వేస్తానే అనే నినాదంతో నిర్వహించిన ర్యాలీలో నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్ తహసీల్దార్‌లు విజయ్‌కుమార్, వెంకటేశ్, సీఐ రాములు, పోలీసు సిబ్బంది, ఎంపీడీవో పాండు, డిప్యూటి తహసీల్దార్ సురేశ్‌కుమార్, శివకుమార్‌గుప్త, సీడీపీవో జయరాంనాయక్, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బల్‌రాంనాయక్, ఎంఈవో రాంరెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు కే.దస్తప్ప, సూర్యనాయక్, చంద్రశేఖర్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన పనులు



విద్యుత్ స్తంభాల పనులను పరిశీలిస్తున్న వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్‌గౌడ్, అంజనేయులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో కరెంట్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 14వ వార్డులో శనివారం ఆయన స్థానిక కౌన్సిలర్ బండారి వసంత శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి కరెంట్ పనులను పర్యవేక్షించారు. అవసరమైన చోట్ల ఇంటర్‌పోల్స్ వేయించి పాత ఇనుప స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయిస్తున్నామని వారు తెలిపారు. కొత్త స్తంభాల ఏర్పాటుకు యంత్రంతో గుంతలు తీసే పనులను వారు పరిశీలించారు. ఇళ్లపై నుంచ వెళ్లే విద్యుత్ తీగలను సరి చేసి ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ అధికారులు, సిబ్బంది సహకారంతో తగిన నివారణ చర్యలు తీసుకుంటునా ్నమని పేర్కొన్నారు. లోఓల్టేజీ సమస్య రాకుండా లైన్లు కన్వర్షన్ చేసి అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించేందుకు అధికారులతో చర్చిస్తామని తెలిపారు. మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బండారి అంజనేయులు, నాయకులు బండారి మహేశ్‌గౌడ్, పల్లె విజయ్‌గౌడ్, పల్లె సదాశివుడు గౌడ్, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు పనులు నాణ్యతతో పూర్తి చేయాలి: ఎంపిపి



మండల కార్యాలయంలో పీఆర్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ రోడ్ల నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్ శనివారం ఆయన పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులతో రోడ్ల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఇటీవల అంకుశాపూర్ నుంచి ఎన్ఎఫ్‌సీనగర్ వరకు వేస్తున్న రోడ్డు వర్షాలకు దెబ్బతినడం నాణ ్యత లోపాన్ని తెలియజేస్తుందని ఎంపిపి పేర్కొన్నారు. దెబ్బతిన్న చోట్ల వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి అసంపూర్తిగా ఉన్న రోడ్డును నాణ్యతతో తిరిగి పూర్తి చేసేందుకు పనులు చేయాలని, నిర్లక్ష్యం చేస్తే సహించబోమని 5 రోజుల్లో పనులు చేపట్టకుంటే జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని ఎంపిపి స్పష్టం చేశారు. పీఆర్ డీఈ సుధాకర్, జడ్పీ ఏఇ జగపతిబాబు, మండల ఏఇ పల్లా వెంకట్‌రెడ్డిలతో ఎంపిపి రోడ్డు పనులపై సమీక్షించారు.



చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చేవెళ్లకు చెందిన కనకమామిడి తిరుపతి రెడ్డి ఏర్పాటు చేసిన రథోత్సవ సేవలో పాల్గొన్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి,నాయకులు సున్నపు వసంతం, దేవర వెంకటరెడ్డి, నర్సింలు, బాగిరెడ్డి, అర్ధశేఖర్‌రెడ్డి,ఎన్ను జంగారెడ్డి, మల్గారి వెంకట్‌రెడ్డి, గుండాల రాములు, ఆగిరెడ్డి,వీరేందర్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి,కనకమామిడి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఆర్‌జీఐలో మేనేజ్‌మెంట్ జాతీయ సదస్సు

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో మేనేజ్‌మెంట్ విభాగ జాతీయ సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఇన్నోవేషన్స్ అండ్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మేనేజ్‌మెంట్ సక్సెస్-2023 (ఐఈటిఐఎంఎస్)ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మైండ్స్ డాట్స్ సంసల్టింగ్ కంపెనీ వ్యవస్థాపక డైరక్టర్ రాంజలదర్గం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులను ఉద్దేశించి మానవ ఆవిష్కరణలు ఏవిధంగా ఉత్పత్తి అవుతయో లక్ష్యాలను ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలనేది తెలియజేశారు. కళాశాల డైరక్టర్ సీవి క్రిష్ణారెడ్డి, డీన్ జనార్ధనరాజు, సదస్సు కన్వీనర్ ఎంబిఏ డీన్ రవీంద్రరెడ్డి, ఇంజనీరింగ్, ఫార్మసీ డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌డిఎఫ్‌తో అన్ని వార్డుల్లో సిమెంట్‌రోడ్లు

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మంత్రి మల్లారెడ్డి మంజూరు చేసిన ఎస్‌డిఎఫ్‌తో అన్ని వార్డుల్లో సిమెంట్‌రోడ్ల నిర్మాణం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర ్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డులోని బాలాజీ నగర్‌లో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఆమె స్థానిక కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్‌తో కలసి పరిశీలించారు. మ ంత్రి మల్లారెడ్డి ప్రత్యేక అభివృద్ధి నిధులు ద్వారా ప్రతివార్డుకు రూ.10 లక్షల చొప్పున కేటాయించగా సీసీ, బీటీ రోడ్లను రోడ్లు, భవనాలశాఖ అధికారుల ద్వారా వేయిస్తున్నారని ఆమె తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మంత్రి మల్లారెడ్డి సహకారంతో మరిన్ని ప్రజలకు అవసరమైన పనులు చేపడుతామని ఆమె పేర్కొన్నారు.

## బాలికపై అత్యాచారం..ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

**శంకర్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** మైనర్ బాలికను ప్రేమించి మాయ మాటలు చెప్పి అత్యాచారం చేసిన యువకుడిపై మోకిల పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి సిఐ నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మోకిల గ్రామానికి చెందిన ఆసిఫ్ (25) గత కొంతకాలంగా అదే గ్రామంలో నివశిస్తున్న రాజస్థాన్‌కు చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి పది రోజులుగా నగరంలో పలు చోట్ల తిప్పి అత్యాచారానికి పాల్పడ్డాడు. యువతి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని గాలించి పట్టుకున్నారు. యువతికి వైద్య పరీక్షలు నిర్వహించగా యువతిపై పలు సార్లు అత్యాచారం చేసినట్లు తెలిసింది. ఈ మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు సిఐ తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఆగస్టు19,ప్రభాతవార్త :** పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ శ్రీరామరక్షల కాపాడుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామానికి చెందిన గూడపు బలవంత రావుకు రెండు లక్షల 50వేల రూపాయలు ,రాయన్నగూడ ,కవ్వగూడ ,పాలమాకుల,అల్లికోల్ తండా,బహదూర్ గూడ, పెద్దశాపూర్,సంగిగూడ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మొత్తం సుమారు 5లక్షల 68వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నిరటి రాజు ముదిరాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్ రావు,సర్పంచ్ లు రాజ్ కుమార్,రాంగోపాల్,దేవరకొండ రమేష్ యాదవ్,చిన్న గోల్కొండ సింగిల్ విండో డైరెక్టర్ అనంత రెడ్డి,రాజు నాయక్,నిరటి శేఖర్ ముదిరాజ్,ఈరేఖ శివాజీ,గుడాల విశ్వనాథ్ కుమార్ గౌడ్, జంగయ్య గౌడ్,లాల్సింగ్,భిక్షపతి,విశాల్,అశోక్,పొగాకు రాజ్ కుమార్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కల్గించం

-చిరుజల్లుల మధ్య మరమ్మతు పనులు చేపట్టిన సిబ్బంది



మేకగూడ వద్ద మరమ్మతు పనులు చేయిస్తున్న ఎడి రవీందర్,

**నందిగామ ఆగస్టు19,ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు ,విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని నందిగామ -కొత్తూరు సబ్‌డివిజన్ ఎడి రవీందర్ అన్నారు.శనివారం మధ్యాహ్నం చిరుజల్లులు కురుస్తున్న రైతులకు,పరిశ్రమలకు, విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కల్గకుండా యుద్దప్రాదిపదికన చర్యలు చేపట్టి విద్యుత్ అంతరాయాన్ని తొలగించారు.విద్యుత్ సరఫరాలోని అంతరాయాన్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న విద్యుత్ సిబ్బంది పనితీరును ఈ ప్రాంత రైతులు,పారిశ్రామిక వేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ విద్యుత్ ఎఇ శ్రీధర్,లైన్‌మెన్ అగస్టిన్ రెడ్డి,విద్యుత్ సిబ్బంది,పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను మరింత పటిష్టం చేయండి

-నాబార్డ్ అధికారి దశరథ్ వెల్లడి



**తలకొండపల్లి ఆగస్టు19,ప్రభాతవార్త :** జిల్లాలోని మహిళా సంఘాలను మరింత ప్రతిష్ట చేయాలని నాబార్డ్ అధికారి దశరథ్ వెల్లడించారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్యలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన నాబార్డ్ అధికారి దశరథ్ మాట్లాడుతూ...మహిళా సంఘాల రీపేమెంట్ చేసే విధంగా పనిచేయాలన్నారు.మహిళలకు స్వయం ఉపాధి కింద ఉచితంగా శిక్షణ అందజేస్తున్నందున సద్వినియోపరుచుకోవాలన్నారు.అంతకు ముందు ఏపిఎం శ్రీదేవి మాట్లాడుతూ....మండలంలో మహిళా సంఘాల పనితీరు రుణాలు పొందిన వివరాలు తదితర విషయాలపై మహిళా గ్రూపులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సంఘాల మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్శిటిలో ప్రవేశాలకు గడువు పెంపు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటిలో డిగ్రీ ప్రవేశాలకు గడువును సెప్టెంబర్ 5వరకు పెంచినట్ల ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రెన్సిపాల్ డాక్టర్ కే.ప్రభూ,అభ్యాసక సహాయ కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.నాగోజిలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్,రెండు సంవత్సరాల పాటు ఐఐటి,డిప్లమా పూర్తి చేసి ఆసక్తి కలిగిన వారు సెప్టెంబర్ 5వ తేదీ లోపు బిఆర్ఏఓ ఆన్‌లైన్.ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవలని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు సంబంధిత సర్టిఫికేట్లతో సహాయ కేంద్రాంలో వెరిఫికే షన్ చేసుకోవాలని సూచించారు.రెండవ,మూడవ సంవత్సరం చదు వున్న విద్యార్థులు అడ్మిషన్ ఫీజును సెప్టెంబర్ 5లోపు చెల్లించాలని తెలిపారు.వివరాలకు 7382929772 సంప్రదించాలని సూచించారు.

## తెగిపడిన విద్యుత్ వైర్లు

-విద్యుత్ సరఫరా పునరుద్దరించని అధికారులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల పరిధిలోని ఆలంకాని గూడ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన చిన్నారెడ్డి గూడ గ్రామ పరిధిలో సబ్ స్టేషన్ నుంచి పంట పొలాలకు వచ్చే విద్యుత్ వైర్లు తెగి పంట పొలాలపై పడింది. వైర్లు తెగిపడడంతో వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇది జరిగి మూడు రోజులైనా ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోలేదు.అయితే తిరిగి విద్యుత్ పునరుద్దరణ పనులు చేపట్టకపోవడం వల్ల బోర్లు పని చేయక పంట పొలాలు, కూరగాయల తోటలు కళ్లముందే ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంకర్‌పల్లి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతాంగం అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల ఆవేదనను అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.



పంట పొలాలకు తెగిపోయిన పడిన విద్యుత్ వైర్ల దృశ్యం



తలకొండపల్లిలో ఫోటోగ్రఫీ దినోత్సం జరుపుకుంటున్న దృశ్యం



ఆమనగల్లులో లూయిస్ డాగరే చిత్రపటం ముందు నివాళులు అర్పిస్తున్న ఫోటోగ్రాఫర్లు



లూయిస్ డెగ్యురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫోటోగ్రాఫర్ల సంఘం



లూయిస్ డాగ్యురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫోటోగ్రాపర్లు



లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్స్

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి ఆగస్టు19,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్బంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్రే చిత్రపటానికి ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ పూలమాల వేశారు.అనంతరం కేక్ కట్ చేశారు.అలాగే మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఫోటోగ్రాఫర్ల ఐక్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు కాలే శేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శంకర్,ఉపాధ్యక్షుడు యాదగిరి ఫోటోగ్రాఫర్లు శేఖర్,రవుఫ్ నరసింహ మధు,విజయ్, రమేష్,మల్లేష్, కృష్ణ, చెన్న కేశవులు,మహేష్,కిరణ్ శ్రీను,సాయి, నాగేష్, ఆంజనేయులు, రంగా,తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు మండలంలో...**

**ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త:** ఆమనగల్లు ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కాడిగ సత్యం, శ్రీశైలం, వెంకటేశ్, జబ్బార్, బిక్కు, విజయ్, శివకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో...**

**షాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని షాబాద్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ దగ్యూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లూయిస్ దగ్యూరే 1839 ఆగస్టు 19న తన మొదటి ఫోటోగ్రఫీని ప్రపంచానికి పరిచయం చేయడంతో ఈరోజు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు ఫోటో గ్రాఫర్ సంఘం మండల అధ్యక్షులు కుర్వ మల్లేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ సంఘం మండల అధ్యక్షులు కుర్వ మల్లేష్, గౌరవ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి శేఖర్, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి, లక్ష్మణ్, రాములు, దేవేందర్, బిమేష్, అంబేద్కర్, ఫోటో, వీడియో గ్రాఫర్లు తదితరులు ఉన్నారు.

**కొత్తూర్ మున్సిపాలిటీలో...**

**కొత్తూర్, ఆగస్టు 19. ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫోటోగ్రఫీ అధ్యక్షుడు గోపాల్ రాథోడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాపర్ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్బంగా ఫోటోగ్రఫీ సభ్యులు మాట్లాడుతూ.... ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాపర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారన్నారు. అనంతరం మండల ఫోటోగ్రఫీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాణిక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసిన్, కోశాధికారి జ్ఞానేశ్వర్, కొత్తూర్ మండల ఫోటో గ్రఫీ యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

**కడ్తాల్‌లో మండలంలో..**

**కడ్తాల్,ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కడ్తాల్ ఫొటోగ్రఫీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ డాగురే పూలమాలవేసి నివాళుర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీశైలం, ఉపాధ్యక్షులు రబ్బాని, కార్యదర్శి భీష్మచారి, కోశాధికారి కిరణ్, ఫొటోగ్రాఫర్లు శ్రీను, మహేష్, కృష్ణ, ధనుంజయ్‌గౌడ్, శివ, మహెందర్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

-చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి పిలుపు

**చేవెళ్ళ, ఆగస్టు 19, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు.జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ పటిష్టత్మకంగా తీసుకున్న గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ కాలనీ, భగత్‌సింగ్ కాలనీ ఇంటింటికి ప్రచారం చేశారు.ఈ సందర్బంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు వర్గాల అభివృద్దికి పాడు పడిన పార్టీ కాంగ్రేస్ పార్టీ ఒక్కటేనన్నారు. గ్రామాల్లో కాంగ్రేస్ పార్టీకి విశేష స్పందన లబిస్తుందన్నారు. గతంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, భూపంపిణీ, రుణ మాఫీ వంటి పలు పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ. 25 వేయిలను నెలకు గౌవర పెన్షన్, మొదటి సంవత్సంలో ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలను భర్తి చేస్తామన్నారు. నిరుద్యోగ భృతితోపాటు సెంట్రలైజ్‌డ్ అన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్,యూత్ కమీషనన్ ఏర్పాటు చేసి రూ.పది లక్షల వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. మహిళలకు అర్ధికంగా అభివృద్ది చేందేందుకు రుణాలను అందిస్తామన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణామాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకంతో భూమి గల రైతులతో పాటు కవులు రైతులకు ఏడాదికి రూ.15000 వేయిలు, భూమిలేని ఉపాధి హమి రైతు కూలీలకు ఏడాడికి 12,000 వేలు, రైతు కూలీలు భూమిలేని రైతులకు సైతం రైతు బీమా పథకం 500 రూపాయలకే అందిస్తామన్నారు. ఈ నెల 26వ తేదిన చేవెళ్లలో జరిగే ఎస్సీఎస్టీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రేస్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి క్రిష్ణం రాజు, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి,గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి,చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ,ఎంపిటిసి గుండాల రాములు, నియోజకవర్గ అద్యక్షుడు గుడిపల్లి పెంటారెడ్డి, చేవెళ్ల మండల యూత్ కాంగ్రేస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల మండల మహిళ కాంగ్రేస్ అద్యక్షురాలు దేవర సమత, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంగియాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు పెంటయ్యగౌడ్,వెంకటేష్ బాబు, ఉప్పర స్వరూప, అవుసుల పుష్పలత, చేవెళ్ల మహిళ కాంగ్రేస్ పార్టీ జనరల్ సెక్రటరి గుడిపల్లి గీత, ఓబిసి సెల్ అద్యక్షురాలు సూర్యపేట శ్రీనివాస్ గౌడ్, సుశాంత్,తరుణ్,జైనారామ్‌రెడ్డి, కావలి తిరుపతి,అల్లాడ హరిశ్వర్‌రెడ్డి, కమ్మేట విష్ణువర్దన్‌గౌడ్, మల్లేష్, శ్రీనివాస్, బండారి టీల్లు, యాదగిరి పాల్గోన్నారు.



చేవెళ్లలో గడప గడపకు కాంగ్రేస్ కార్యక్రమంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ

# తొందరపడకండి...ఇంకా టికెట్టు పక్కా కాలేదు

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి
- సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను నమ్మొద్దు
- లిస్టును ముఖ్యమంత్రియే స్వయంగా ప్రకటిస్తారు... అప్పటి వరకు వేచ్చి ఉండండి...

**షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇంకా అధికార పార్టీ తరుపున ఇంకా ఎమ్మెల్యే టికెట్ ఎవరికి అన్నది ఖరారు కాలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తారు అప్పటి వరకు అభిమానులు, కార్యకర్తలు తొందర పడకండి అంటూ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. శనివారం కొన్ని సోషల్ మీడియాల్లో ఎమ్మెల్యే టికెట్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికే ఖరారు అయినట్లు వార్తలు రావడంతో ఆయన అభిమానులు ఒక్కసారిగా ఆర్టీసీ కాలనీలోని ఆయన పార్టీ కార్యాలయం ముందు సంబరాలు జరుపుకున్నారు. దీంతో స్పందించి మాజీ ఎమ్మెల్యే వెంటనే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సోషల్ మీడియాలో వస్తున్న సమాచారాలను నమ్మకూడదని, ముఖ్యమంత్రి కేసీఆరే అధికారికంగా విడుదల చేస్తారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి జాబితా విడుదల చేయలేదని, సోషల్ మీడియాల్లో ఎవరికీ వారు అనవసరమైన వార్తలు పోస్టులు చేస్తున్నారని ఆ వార్తలను నమ్మొద్దని ఆయన పార్టీ నాయకులకు, అభిమానులకు, కార్యకర్తలకు సూచించారు. అధిష్టానం జాబిత విడుదల చేసే వరకు ఎవరు కూడ ఇలాంటి వేడుకలు చేసుకోవద్దని అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే టికెట్టు వంద శాతం తనకే వస్తుందన్న నమ్మకం ఉందని, అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయన మీడియాకు తెలిపారు. అదేవిధంగా అధిష్టానం షాద్‌నగర్ ఎమ్మెల్యే టికెట్టు ప్రస్తుత ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు కానీ, లేదా నాకు ఇచ్చిన అంత కలిసి పని చేయడానికి సిద్దంగా ఉన్నామని ఆయన మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా టికెట్ వ్యవహారాన్ని ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేయరాదని ఆయన తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ ఓటు విలువను తెలుసుకోవాలి




కందుకూరు మండలంలో ఓటరు చైతన్యంపై జరిగిన 5కె రన్

**కందుకూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుదం లాంటి దని రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ గోపాల్ పిలుపునిచ్చారు. ఓటరు చైతన్యం కోసం శనివారం మండల కేంద్రంలో 5కె రన్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయా శాఖల ఉద్యోగులు వివిద గ్రామాలనుండి వచ్చిన యువకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గోపాల్ వారిని ఉద్దేశించి మాట్లాడారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రతి ఓటరు విదిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిఐ విష్ణువర్దన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, అయా శాఖల సిబ్బంది మరియు యువకులు నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



చేవెళ్లలో నిర్వహించిన 5కె రన్‌లో పాల్గొన్న చేవెళ్ల ఆర్డిఓ సాయిరామ్

**చేవెళ్ళ, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఓటు విలువను తెలుసుకోవాలని చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిరామ్ అన్నారు. ఐ ఓట్ షూర్ నినాదంతో శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో 5కె రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిరామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటింగ్ ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. ఓటింగ్ శాతంను పెంచాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ప్రజా స్వామ్యంలో ఓటు విలువను తెలుసుకుని మసులుకోవాలన్నారు. ఇవిఎం మిషన్ లపై కూడ అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణ య్య, సిఐ లక్ష్మారెడ్డి, చేవెళ్ల డివిజన్ నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల నయాబ్ తహసీల్దార్ రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు,యువకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి చేయూతనిస్తున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు



ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఆదపలో ఉన్న వారికి చేయూతనందిస్తూ అక్కున చేర్చుకుంటూ కొండంత అండగా నిలుస్తున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో బిఎన్‌రెడ్డి ట్రస్టు సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన మూలి నర్సింహకు రూ. 10 వేలు, పోలోజుకుమార్‌కు రూ. 5 వేలు, పంది రామచందర్‌కు రూ. 10 వేలు, మలీ క్జగూడ గ్రామానికి చెందిన వరికుప్పల పాండు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలకు రూ.10 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్బంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన వంతుగా నిరుపేదలకు ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ సేవలు అందిస్తూ ఉంటారని పేర్కొన్నారు. గ్రామంలో ప్రమాదాల బారిన పడిన వారిని పరామర్శిస్తూ వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు వరం

-షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొత్తూర్, ఆగస్టు 19. ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల లలితకు సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజురైన రూ.60వేల చెక్కును షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణయాదవ్, కొత్తూర్ వైస్ ఎంపీపీ శోభలింగంనాయక్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి, నాయకులు జైపాల్, దేశాల భీమయ్య, పల్గుట్ట మల్లయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.



లబ్దిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

## నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి : బైతి శ్రీధర్



**శంషాబాద్ ఆగస్టు19,ప్రభాతవార్త :** బిజెపి యువమోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో బిజెవైఎం నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని,అలాగే పెండింగ్‌లో ఉన్న ఖాళీ పోస్టలను భర్తీ చేయాలని బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ యాదవ్ అన్నారు.2018 ఎన్నికల మానిఫెస్టో ప్రకారం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తు తహసీల్దార్ నాగమణికి మెమొరండం అందజేశారు.ఈ కార్యక్రమంలో బైతి శ్రీధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని అవసరం అయితే కలెక్టరేట్లను ముట్టడిస్తామని చివరికి ప్రగతి భవన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు పరిష్కరించలేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే,మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని ఎమ్మెల్యే మరియు మంత్రులను గ్రామాలలో తిరగనివ్వబోమని,తక్షణమే నిరుద్యోగులకు 1లక్ష 60వేల రూపాయలు తక్షణమే చెల్లించాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి మహేందర్,బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,సిద్ధు,జ్ఞానేశ్వర్,రాకేష్ రాజ్,సంతోష్ కుమార్,హరీష్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో 24న గద్దర్ సంస్మరణ సభ



ఆమనగల్లులో పోస్టర్ విడుదల చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

**ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త:** ప్రజాయుద్దనౌక, కవి గద్దర్ సంస్మరణ దినోత్సవ సభను ఈనెల 24న ఆమనగల్లు మండల కేంద్రంలో ఆలేటి నారాయణసాగర్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు పలు ప్రజా సంఘాల నేతలు తెలిపారు. సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా విమలక్క, లెల్లి సురేష్, ప్రొఫెసర్ వెంకటదాసు, సిఎల్ యాదగిరి, జక్క గోపాల్, జి. యాదగిరి హాజరౌతున్నారని వారు వివరించారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గద్దర్ సంస్మరణ సభ ప్రచార వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అంబేద్కర్ జ్ఞాన జాతర కోఆర్డినేటర్ జి. సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు పాపిశెట్టి రాము, కడ్తాల ఎంపీపీ మోత్యానాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గద్దర్ ప్రజా ఉద్యమ కోసం చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ప్రజాయుద్ద నౌకగా ఆయన బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై గొంతెత్తి పాడారని కొనియాడారు.

## గురునానక్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ 'డే




పట్టభద్రులైన విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల కేందంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే,ప్లేస్‌మెంట్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టభద్రులైన విద్యార్థులకు ఆ కళాశాల వైస్ చైర్మెన్ గగన్ దీప్ సింగ్ కోహ్లి,మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్ఎస్ సైని,డైరక్టర్లు మెరిట్ సిర్టిఫికేట్లు,డిగ్రీ పట్టాలను అందజేశారు.డిగ్రీ,మాస్టర్స్ డిగ్రీలల్లో ప్రథమ,ద్వితియ స్థానాలు పోందిన 32మంది విద్యార్థులకు గోల్డు,సిల్వర్ మెడల్స్ అందజేశారు. ప్లేస్‌మెంట్ల ద్వార ఉద్యోగాలు పోందిన 1350 మంది విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ గగన్ దీప్ సింగ్ కోహ్లి,మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్ఎస్ సైనిలు మాట్లాడుతూ గురునానక్ సంస్థల నుండి ఉత్తీర్ణులైన విద్యార్థులు దేశం ప్రయోజనం పోందాలని సూచించారు.తమ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన బహుళ జాతి సంస్థల్లో ఉద్యో గాలు పోందడం అనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ కడుగంటి వెంకటరావు,ప్రెన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ్‌రెడ్డి,జాయింట్ డైరక్టర్ డాక్టర్ పార్థసారధీ,అసోసియేట్ డైరక్టర్ డాక్టర్ రిషి సయాల్ తదితరులున్నారు.

## రేపు ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త:** ఈనెల 21వ తేదీన ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వై.అరుణ తెలిపారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ సమావేశం మందిరంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన మండల సభ జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాసమస్యలు, ఎజెండాలోని అంశాలపై సభలో చర్చిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఎంపిడిఓ అరుణ కోరారు.

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### -ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి ఆగస్టు19,ప్రభాతవార్త :**
మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం ఎంపిడివో కార్యాలయంలో మైనారిటీలకు లక్ష రూపాయల చెక్కుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మహేష్ హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేని విధంగా మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణనే అని ఎమ్మెల్యే అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే దిశగా కృషి చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,అరవింద రావు,మైనారిటీ నాయకులు,రైతు సమన్వయ అధ్యక్షుడు, ఎంపిపిలు,మండల నాయకులు,వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంకు విరాళం



విరాళం అందిస్తున్న ఉపసర్పంచ్ అంజి.

**బొంరాస్‌పేట్.ఆగస్టు19,ప్రభాతవార్త ః**
ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామీ దేవాలయ శిఖరం నిర్మాణం కోసం 50వేల విరాళం అందించారని ఉపసర్పంచ్ అంజి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభయాంజనేయ స్వామీ దేవాలయ శిఖర నిర్మాణం కోసం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిసంప్రదించిన వెంటనే విరాళం ఇవ్వడం సంతోషకరం అని విరాళంను గ్రామప్రజల సమక్షంలో ఆలయ కమిటీకి శనివారం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ ఖాజామైనోద్దీన్,డైరెక్టర్ లచ్చప్ప, సుభాష్‌రావు, వారు సభ్యులు నిరంజన్,నాగబూషన్,శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎ ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలి



నిరసన తెల్పుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు.

**కొడంగల్,ఆగస్టు19,ప్రభాతవార్త ః**
విద్యాశాఖ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యలయం ముట్టడిలో శాంతియుతంగా నిరసన చేపడుతున్న సమగ్రశిక్షా ఉద్యోగులను అన్యాయంగా అరెస్టు చేయడం బాధాకరమని ఎస్ఎస్ఎ ఉద్యోగులు శనివారం మండల విద్యావనరుల కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయసంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అపలేరని తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.2012 నుండి వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న తమకు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాఘవేందర్,దస్తప్ప, శ్రీనివాస్,వెంకటయ్య, తిరు మల్లేష్,వేణు,శంకరయ్య,ఉపాధ్యా సంఘాల నాయకులు మల్లయ్య, నర్సిములు,బాల్‌రాజ్,నారాయణ,వెంకటయ్య పాల్గొన్నారు.

## సామాజిక సేవల్లో బషీరాబాద్ ఫోటోగ్రాఫర్స్



విద్యార్థులకు నీటి బాటిల్స్‌ను అందించిన ఫోటోగ్రాఫర్స్

**బషీరాబాద్,ఆగష్టు 19,ప్రభాతవార్త:**
ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా బషీరాబాద్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు జై నారాయణ స్టూడియో నందు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఫోటోగ్రాఫీ అసోషియేషన్ అధ్యక్షలు టి.మహేష్ ఆధ్వర్యంలో కెమెరా పితామహుడు లూయిస్ దాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,అల్పాహారం పంపిణీ చేశారు.అక్కడి నుండి కస్తూరి బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయములోని విద్యార్థులకు నీటి బాటిల్స్‌ను అందించారు.సేవకార్యక్రమం అనంతరం అసోషియెషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాము,సీనియర్ ఫోటోగ్రాఫర్ అంబాదాస్,కోశాధికారి ప్రవీణ్ కుమార్,ఫోటోగ్రాఫర్లు జగదీష్, దినేష్, మహేష్,నరేష్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమాభివృద్ధికి పెద్దపీట

**ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సర్కారు సంక్షేమాభివృద్ధికి పెద్దపీఠ వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. 9ఏళ్ళ సుపరిపాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజారంజక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, అనతికాలంలోనే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్ది దేశానికీ ఆదర్శంగా నిలిపారని ఆయన కొనియాడారు. ఆమనగల్లు పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన ఎండి యూసుఫ్‌కు రూ.29వేలు, గౌరారంకు చెందిన నల్లవోలు మహిపాల్‌రెడ్డికి రూ.12వేల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్దిదారులకు శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో లబ్దిదారునికి అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును కొనియాడుతూ తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా ప్రజలు కేసీఆర్ నాయకత్వ పాలనను కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, రైతుబంధు సమన్వయ సమితీ కన్వీనర్ నిట్టనారాయణ, సయ్యద్ ఖలీల్, జంతుక కిరణ్, శివ, రాజేందర్, నహీమ్, భాస్కర్‌రావు, రాజేందర్, మహేశ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారునికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

# భూకుంభ కోణంపై విచారణ జరపాలి

### -ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన అఖిలపక్ష నేతలు
### -వివాదస్పదమైన ట్రస్ట్ భూమిని సందర్శించిన వైనం

**నందిగామ ఆగస్టు19,ప్రభాతవార్త :**
నిరుపేద పిల్లల చదువుల కోసం ,బైలాస్ ప్రకారం కేటాయించిన 102 ఎకరాల ట్రస్ట్ భూమి కుంభ కోణం విషమై తక్షణమే ప్రత్యేక జుడిషియల్ అధికారి చేత విచారణ జరిపించాలని టిడిపి కాంగ్రెస్,సిపిఐ వంటి అఖిల పక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం వివాదస్పదమైన వెంకట్రావ్ ట్రస్ట్ భూమిని అఖిల పక్షనేతలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తమ తమ నాయకగణంతో సందర్శించి అక్కడి రైతులను వివరాలడిగి తెలుసుకున్నారు.నిరుపేద పిల్లల చదువుల కోసం కేటాయించిన ట్రస్ట్ భూమిలో ఇంత పెద్ద కుంభ కోణం జరిగితే పాలకులు ఏమి చేస్తున్నాంని ,ఇందులో అధికారుల పాత్రల ఎంత ఉందని,ఎవరేవరికి ఎంతవాట ఉందో ఈ అంశాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర రాజధాని నగరానికి అత్యంత సమీపంలో ఉన్న నందిగామలో కోట్ల విలువ చేసే ప్రాపర్టీని కాజేస్తున్న మాఫీయాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



నందిగామలో వివాదస్పద ట్రస్ట్ భూమిని సందర్శించిన అఖిల పక్ష నాయకులు

అనంతరం ట్రస్ట్ భూమి వ్యవహారంపై పూర్తి వివరణ చేపట్టి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు విజయ్ కుమార్‌కు అఖిల పక్ష నేతలు వినతిపత్రం అందజేశారు.

అఖిల పక్షం నాయకుల్లో నందిగామ కాంగ్రెస్ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,టిపిసిసి సభ్యులు బాబర్ ఆలీఖాన్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ రజినికాంత్,మైనార్టీ నాయకుడు అబ్దుల్ గన్ని,బి.కృష్ణా రెడ్డి,బి.జంగయ్య గౌడ్, బోమ్మగల్ల నర్సింహ్మా,టిడిపి మండలా ధ్యక్షుడు జిల్లెల బాల్ రెడ్డి,నర్సింలు,సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీను,బి.జంగయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్, నందిగామ, మండల కార్యదర్శి గడ్డం జంగయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోకదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
సెప్టెంబర్ 9న జరిగే జాతీయ లోకదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్ పేర్కొన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి,పోలీస్ అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ సుదర్శన్ నిర్వహించారు.సెప్టెంబర్ 9న జరిగే జాతీయ లోకదాలత్‌లో అధిఖ సంఖ్యలో కేసులు రాజీపడే విధంగా చూడాలని న్యాయమూర్తి తెలిపారు. ఇందులో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు,భార్య భర్తల,కుటుంబ తగాదాలు,చెక్కు బౌన్స్,మెయింటెనెన్స్ ,మోటార్ వెహికల్ ప్రమాద కేసులు మరియు బ్యాంకుల్లో అప్పు తీసుకుని కట్టక వడ్డీపేరుకపోయిన వాటిని కూడా ఈ లోకదాలత్‌లో రాజికుదుర్చుకోవచ్చుని తెలిపారు.సివిల్ తగదా కేసులు కూడా రాజీ కుదర్చుకోవచ్చని రాజీ చేసుకుంటే వారు కట్టిన కోర్టు ఫీజు వాపసు చేయటం జరుగుతుందని తెలియజేశారు.అదేవిధంగా తెలిసి తెలియన చేసిన చిన్న,చిన్న తప్పుల వల్ల కేసులై కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ సమయాన్ని హృద చేసుకుంటున్నామని అనుకుంటున్న వారికి కూడా తమ తప్పు ఒప్పుకున్నట్లయితే వారికి జరిమానా ఉంటుంది అది కట్టినట్లు అయితే వారిపై ఇందులో ఆబ్కారీ శాఖలో కూడా రాజీ పడదగ్గ కేసులను కూడా లోకదాలత్ ద్వారా రాజీపడవచ్చు అంతేకాకుండా పోలీసుల ద్వారానే కాకుండా సంబంధిత అధికారులకు కూడా తెలిపాడం జరిగింది.కేసులు రాజీ చేసుకోవాలని ఎదురు చూస్తున్న వారికి ఇది ఒక చక్కటీ అవకాశమని అన్నారు.జిల్లాలో అధిక సంఖ్యలో కేసులను రాజీపడే విధంగా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు న్యాయ మూర్తి చంద్రకిషోర్ ,ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాంత్,ఎస్పీ కోటిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రాజేశ్వర్,అన్వేష్ సింగ్,సమీన బేగం వికారాబాద్ డిఎస్పీ, నర్సింహులు,తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్,జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్స్, ఎస్ఐలు,కోర్టు కానిస్టేబుల్‌లు,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ వెంకటేష్ పాల్గొన్నారు.




# పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలి

### -పరిగి మాజీ ఎమ్మెల్యే ,డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి



**పరిగి ఆగస్టు19,ప్రభాతవార్త :**
పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం పరిగిలోని తన నివాసంలో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి బూతుల వారిగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.80 సంవత్సరాల పైబడి ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పరిగి నియోజకవర్గంలో 42 వేల ఇందిరమ్మ ఇళ్లను కట్టించామని ప్రలకు గుర్తు చేశారు.నిరుద్యోగులకు రెండు ఉద్యోగాలు ఇస్తామన్నారు.బిజెపి రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని ఈ చట్టానికి బీఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూములపై ఉన్న చట్టంలో మార్పులు తీసుకొస్తామని పేర్కొన్నారు.పేదలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు.కార్యకర్తలు,నాయకులు కాంగ్రెస్ అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ గెలపు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షుడు భూమన్న ,పరశురాం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు లాల్ కృష్ణ,పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,జిల్లా స్పోక్ పర్సన్ శ్రీనివాస్ గుప్తా,శశిధర్ రెడ్డి,పరిగి మండల మహిళ అధ్యక్షురాలు ప్రేమలతో ,ఉపాధ్యక్షుడు ఆనంద్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు తౌర్య నాయక్, సర్పంచ్‌లు బందయ్య,రాజ పుల్లారెడ్డి,సురప్ప వెంకటయ్య,యాదయ్య, ఎంపిటిసిలు జహంగీర్,రవీందర్ రెడ్డి,వెంకటేష్ ,మాజీ సర్పంచ్ నర్సింలు,ఉప సర్పంచ్ మహేష్,మైనార్టీ నియోజకవర్గ నాయకులు అయుబ్,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగవర్ధన్,వెంకటేష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రత్నం,రాకేష్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు ,వివిధ గ్రామ పంచాయతీల అధ్యక్షులు,ఎంపిటిసిలు బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

### - ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి
### - ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ 5కే రన్

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 19, ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి అన్నారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కుపై ప్రజలకు ఆవగాహన కల్పిస్తూ శనివారం మండల కేంద్రంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల నుండి ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వరకు 5కే రన్ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించాన సభలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఓటు హక్కు వినియోగం ద్వార మంచి పాలకులను ఎన్నుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకొవాలని సూచించారు.వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేల యువత ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఓటు పోందిన ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని చెప్పారు.రాజ్యాంగం ప్రతి పౌరుడికి చిన్నా,పెద్ద అనే తేడా లేకుండ ఓటు హక్కు కల్పించిందని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించినట్లు చెప్పారు.ఎన్నికల కమీషన్ ప్రతి సంవత్సరం ఓటర్స్‌డే రోజు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.కార్యక్రమంలో మంచాల ఎంపిడిఓ శ్రీనివాస్,యాచారం,మంచాల తహసీల్దార్లు శ్రీకాంత్ రెడ్డి,ఏవో వెంకటేష్,ప్రసాద్‌రావు,ఇబ్రహీంపట్నం సిఐ రామకృష్ణ,అధికారులు యశ్వాంత్,శ్రీనివాస్,గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు,విద్యార్థులకు వివరిస్తున్న ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి

## బీసీలను విడదీసేందుకు అగ్రవర్ణాల కుట్ర .!

### - విగ్రహాల ఆవిష్కరణలో మోసపూరిత రాజకీయం
### - అగ్రవర్ణాల ఆధిపత్యం నుండి తాండూరును కాపాడుకుందాం .!
### - బీఎస్పీ తాండూరు అసెంబ్లీ ఇంచార్జ్ సత్యమూర్తి




సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ సత్యమూర్తి

**తాండూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రోజు రోజుకు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్న బీసీలను విడదీసేందకు అగ్రవర్ణాల కుట్ర జరుగుతుందని బహుజన్ సమాజ్ పార్టీ తాండూరు అసెంబ్లీ ఇంచార్జ్ దొరశెట్టి సత్యమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా తాండూరులో విగ్రహాల ఆవిష్కరణ పేరుతో మోసపూరిత రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. శనివారం తాండూరు పట్టణంలోని బిఎస్పీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తాండూరులో బీసీలను విడదీసేందకు అగ్రవర్ణాల కుట్ర జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయంగా బీసీల ఎదుగుదలను జీర్ణించుకోలేక మోసపూరితంగా బీసీలను విడదేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ఏడాది తాండూరు పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తే కొందరు నేతలు, అధికారులు అడ్డుపడి దిమ్మెను కూల్చివేశారని గుర్తు చేశారు. అప్పుడు తాండూరులో ఇదే ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఇదే తెలంగాణ ప్రభుత్వం ఉందని అన్నారు. అప్పుడు అడ్డంకులు ఎలావచ్చాయని... ఇప్పుడు విగ్రహా ఆవిష్కరణను ఘనంగా ఎలా నిర్వహించారని ప్రశ్నించారు. విగ్రహా ఆవిష్కరణలో ఓ బీసీ నేతను ముందుకు వేసి మోసపూరిత రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. బిఎస్పీ పార్టీ ఏ కులానికి, మతానికి, వర్గానికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తాండూరులో విగ్రహా ఆవిష్కరణలో బీసీలను విడదీసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని బీసీలు అందరు గమనించాలని అన్నారు. అగ్ర వర్ణాల ఆధిపత్యం నుండి తాండూరును కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు సోమశెట్టి జగదీశ్వర్, నవీన్‌కుమార్ యాదవ్, అంజద్ అలీ, రవికుమార్, సల్మాన్, సత్య పాల్గొన్నారు.

## అన్మాస్‌పల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**కడ్తాల్,ఆగస్టు 19 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ పంచాయతీలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు క్యాతిక మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడ్తాల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బిజెపి పార్టీ నుండి దాసరి మహెందర్, పోతుగటి సాయి, జగన్, మాదాపురం నాగరాజు, కంబాల మహేష్, శ్రీనివాసులు తదితరులు నాయకులను బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్ వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లీ కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడవసారి అధికారం చేపడతారని పరమేశ్ అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్లు కృష్ణయ్య యాదవ్, నరసింహగౌడ్, మాజీ గ్రామ అధ్యక్షులు రాజుగౌడ్, వార్డు సభ్యులు డాన్‌శ్రీను, దేవులనాయక్, రమేష్‌కుమార్‌గౌడ్, గిరి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్, నాయకులు నరెందర్ యాదవ్, శేఖర్ యాదవ్, రవి, రాజు, సురేష్, శేఖర్, మోహన్, కృష్ణ, శ్రీనివాస్, శివ, హరికృష్ణ, రమేష్,మహేష్, గణేష్, మైసయ్య పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్

## గ్రామంలో గొడవలు పడుతున్న వ్యక్తి బైండోవర్

### -డిటీ సురేష్‌కుమార్



బైండోవర్ చేస్తున్న ఉప తహసీల్దార్

**కొడంగల్,ఆగస్టు19,ప్రభాతవార్త ః**
కొడంగల్ డిప్యూటీ తహసీల్ధార్ సురేష్‌కుమార్ పెద్దనందిగామ గ్రామానికి చెందిన కుర్వ శివ తండ్రి మల్లప్పను శనివారం బైండోవర్ చేయడం జరిగింది.గ్రామంలో ప్రతి రోజు అందరితో గొడవలు పడుతూ అందరిని ఇబ్బందులకు గురిచేయడంతో న్యూసెన్స్ కేసునమోదుతోపాటు బైండోవర్ చేసి లక్ష రూపాయాల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**చౌడపూర్ ఆగస్టు19,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముష్టిపల్లి ప్రకాష్ శుక్రవారం రాత్రి మరణించారు.పేపర్ బాయ్‌గా జీవనం సాగిస్తున్న ప్రకాష్ మరణించిన వార్త తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే ,జిల్లా డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించి,అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్,యాదయ్య,ఎరుకలి యాదయ్య,సలీం,మాసయ్య,రాము,కాంగ్రెస్ కార్యకర్తలు,ఉన్నారు.

## కక్కరాల తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

### - హాజరైన కేశంపేట జడ్పీటీసీ విశాలశ్రవణ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర యువనాయకుడు మిథున్‌రెడ్డి



తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న జెడ్పీటీసీ తాండ్రవిశాలశ్రవణ్‌రెడ్డి, బీజేపీ నాయకుడు మిథున్‌రెడ్డి

**షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) :**
గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే తీజ్ ఉత్సవాలను ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని పుట్నోనిగూడ గ్రామ పంచాయితీ పరిధిలోని కక్కరాల తండాలో వైభవంగా నిర్వహించారు. శనివారం గ్రామ సర్పంచి జగన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామప్రజలు, చిన్నారులు, యువతియువకులు అంత కలిసి తీజ్ ఉత్సవాలను ఘనంగా చేశారు. ఈ కార్యక్రమానికి కేశంపేట మండల జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు మిథున్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై గిరిజనులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యఅతిథులుగా హాజరైన జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రవణ్‌రెడ్డిని, మిథున్‌రెడ్డిలకు గిరిజనులు తమ వేషధారణాలువేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు రాజునాయక్, గ్రామస్థులు, పెద్దలు చిన్నారులు, యువతియువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాడ వాడలో నమో రాఖీ రక్ష కానుకలు



ఆడపడుచులకు చీరలను పంపిణీ చేస్తున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి.

**షాద్‌నగర్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) :**
బీజేపీ సీనియర్ నాయకుడు, పాలమూరు ట్రస్టు చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి నమో రాఖీ రక్ష కార్యక్రమాన్ని చేపట్టి నియోజకర్గంలోని వాడ వాడలో ఆడపడుచులకు చీరలను పంపిణీ చేస్తున్నారు. అందులోభాగంగానే శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కందివనం, ఎల్లంపల్లి, రంగంపల్లి గ్రామాలలో సుమారు 1000కి పైగా చీరలను ట్రస్టు ద్వార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలమూరు ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ప్రతి గ్రామంలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా రాఖీ పండగ రాబోతుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆడపడుచులకు చీరలను పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నమో రాఖీ రక్ష కార్యక్రమాన్ని చేపట్టామని, ప్రతి గ్రామంలో ఆడపడుచులకు చీరలను అందిస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ట్రస్టు ఆధ్వర్యంలో 25 సేవ కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలు అన్నిటిని స్వీకరించి మనస్పూర్తిగా ఆశీర్వాదిస్తున్నారనని ఆయన ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్నచెల్లెళ్ల అనుబంధానికి, సంస్కృతికీ ఈ రాఖీ పండగ నిదర్శనమని ఆలాంటి పండగను పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా చీరలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, ట్రస్టు కార్యకర్తలు, బీజేపీ పార్టీ నాయకుల ప్రోత్స హంతో ఏ కార్యక్రమాన్ని చేపట్టిన విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, ఆకుల ప్రదీప్, భీమయ్య సురేష్, రాజు, ట్రస్టు కార్యర్తలు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి బొలెరో వాహనం బోల్తా

**బొంరాస్‌పేట్,ఆగస్టు19,ప్రభాతవార్త ః** హైదారాబాద్- బీజాపూర్ జాతీయ రహదారి 163పై గొర్రెలను తప్పించబోయి అదుపుతప్పి బొలెరో వాహనం బోల్తా పడింది.స్థానికులుతెల్పిన వివరాల ప్రకారం కొడంగల్ నుండి పరిగి వైపుకు వెళుతున్న కెఎ 32 ఎఎ 3530 నంబర్ గల బొలెరో వాహనం రేగడిమైలారం గ్రామం సమీపంలో గొర్రెలు రోడ్డుపైకిరావడంతో వాటిని తప్పించేందుకు ప్రయత్నించగా అదుపుతప్పి రోడ్డుపైన బోల్తా పడడటం జరిగిందన్నారు.ఈ ప్రమాదంలో బొలెరో వాహనం ఖాళీగా ఉండడంతో డ్రైవర్‌తోపాటుఎలాంటి గాయాలుకాని ప్రాణనష్టం కాలేదని వారు తెలిపారు.